d) If so, the measures being taken to prevent the same?

HON'BLE MINISTER FOR EXCISE & PROHIBITION:
( SRI M. VENKATA RAMANA RAO)

a) There are 444 Toddy tappers Societies in Mahabubnagar District.

b) No Sir.

c) Sporadic incidents of adulteration of toddy with Chloral Hyderate and Diazepam are noticed in the District. 19 cases of adulteration of toddy with Chloral Hyderate and 10cases with Diazepam have been booked during the current year i.e. from 1-4-2010 to 22-3-2011.

d) In all the above cases immediate departmental action was taken by the Prohibition and Excise Superintendents concerned by suspending or canceling the shop licences. Regular inspection of Toddy shops and drawl of Toddy samples are conducted to prevent adulteration of Toddy.

## నిజామాబాద్ జిల్లాలో 7వ నెంబరు జాతీయరహదారిపై రాయల్టీ వసూలు

SNQ.No.37-O (70-B)

Sri S.Jagadeeswar Reddy, MLC

Will the Minister for Roads & Buildings be pleased to state:

a) The amount of royalty expected on NH-7 Roadways from Basavapur to Gadavari Bridge in Nizamabad District.

b) If so, the total amount of royalty collected so far; and

c) The Mandal wise details thereof ?

HON'BLE MINSTER FOR TRANSPORT, ROADS & BUILDINGS:
(SRI DHARMANA PRASADA RAO)

a) The stretch from Km 308 to KM 398.2 of Nagapur- Hyderabad Section of NH 7 falling under Nizamabad Distlrict. The stretch from KM 308 to Km 367 is falling under API package which is completed on 26-3-2009. The expected royalty for AP.1 package is Rs.8,59,00,000/-

b) the Royalty charges paid till date to Mines & Geology Department is as follows:

AP1 Rs.3,26,160/-
AP2 Rs.6,32,94,601.

c) The Mandal wise details is as follows:

| S.No. | Mandal | Metal | |
|---|---|---|---|
| 1. | Ditchpally | 51,50,000 | 56,60,820 |

| | | | |
|---|---|---|---|
| 2. | Jakrampally | 38,00,000 | 72,95,000 |
| 3. | Kamareddy | 1,47,67,931 | 3,87,97,012 |
| 4. | Bhiknoor | 49,93,226 | 47,36,432 |
| 5. | Armoor | | 49,06,000 |
| 6. | Sadasiva Nagar | | 58,40,340 |

Now, we will take up Item No.II of the Agenda.

**PAPERS LAID ON THE TABLE**:

A copy of the Annual Report and Accounts of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited, for the year 2009, as required under Section 619-A(3) of the Companies Act, 1956, along with reasons for delay.

(ఈ నేపథ్యంలో సర్వశ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి, బి. మోహన్‌రెడ్డి, దాచూరి రామిరెడ్డి తదితర ప్రతిపక్ష సభ్యులు వెల్ దగ్గర నిలబడి అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి చేత స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ ఎస్, ఇంద్రసేన్ రెడ్డి (హైదరాబాద్): ముందు సంతాప తీర్మానం అయిన తరువాత స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ముందు వాయిదా తీర్మానాలను రికార్డు చెయ్యండి...

మిస్టర్ ఛైర్మన్ : మాజీ సభ్యులకు సంబంధించిన సంతాప తీర్మానం అయిన తరువాత......

(అంతరాయం)

MR. CHAIRMAN : Mr. Seetha Ramulu, I will come to you. Please, take your seat.

<u>సంతాప ప్రతిపాదన</u>

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ ఎస్.పి.బి.కె. సత్యనారాయణ రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ ఎస్.పి.బి.కె. సత్యనారాయణరావు గారు 1921వ సంవత్సరము సెప్టెంబర్ 23వ తేదీన జన్మించారు. వీరు 1958 నుంచి 1964 వరకు శాసనమండలి సభ్యునిగా తమ సేవలందించారు. వీరు 1999లో రాజమండ్రి పార్లమెంట్ నియోజక వర్గం నుండి సభ్యునిగా ఎన్నికై కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. వీరు తమ జిల్లా అభివృద్ధికై ఎనలేని కృషి చేశారు.

వీరు 2011వ సంవత్సరము జనవరి 21వ తేదీన మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరములు.

* * *

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ సలగల బెంజిమెన్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ సలగల బెంజిమెన్ గారు 1916 సంవత్సరము ప్రకాశం జిల్లాలోని చీరాలలో జన్మించారు. వీరు 1982- 1983 సంవత్సరములో శాసన పరిషత్తు సభ్యునిగా ఎన్నికైనారు. వీరు 1989-91 సంవత్సరాలలో పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైనారు. వీరు తమ జిల్లా అభివృద్ధికై ఎనలేని కృషి చేశారు.

వీరు 2011వ సంవత్సరము మార్చి 6వ తేదీన మరణించారు. వీరి వయస్సు 95 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషములపాటు మౌనం పాటిద్దాము.

(గౌరవ సభ్యులందరూ రెండు నిముషాలు మౌనం పాటించారు.)

MR. CHAIRMAN : Now, Short Discussion...

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఒక ప్రకటన చేస్తామన్నారు....

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి చేత ఒక స్టేట్‌మెంట్ ఇప్పిస్తామన్నారు, ముందు దానిని ఇప్పించండి.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు మనం మాట్లాడిన సమ్మరీ చెపుతామన్నారు, రామిరెడ్డిగారూ, ఇప్పుడు ఛాంబర్‌లో చాలాసేపు డిస్కషన్ చేశాము, అందులో మీరు మాట్లాడారు, మినిస్టర్‌గారు మాట్లాడారు. దయచేసి, అందరూ కూరోచండి.

మ.12.00

శ్రీ కె. పార్ధసారధి : సర్, యాక్ట్ 37/2005 ఎయిడెడ్ టీచర్స్‌కు సంబంధించిన విషయం . ఈ విషయం మీద అసెంబ్లీలో ఇప్పటికే రెండు మూడు సార్లు యాక్ట్‌లు తయారు చేయబడ్డాయి. దాని గురించి ఇప్పుడు గౌరవ శాసన పరిషత్ సభ్యులు ఏదైతే కోరుతున్నారో, దానిని పరిశీలన చేయమని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు, లా డిపార్ట్‌మెంట్‌కు పంపిస్తే వారు దానిని రిజక్ట్ చేస్తున్నారు. ఫండమెంటల్ రూల్స్ ఆఫ్ ఫైనాన్స్‌కు వ్యతిరేకంగా వుందని దానిని రిజక్ట్ చేసారు. దానికి సంబంధించిన పూర్తి వివరాలతో ముఖ్యమంత్రి గారితో చర్చించి, మీ అందరి ఒపీనియన్లు ముఖ్యమంత్రి గారికి తెలియజేసి యాక్ట్ 1/2005, యాక్ట్ 37/2005 మీద, భాషా పండితుల ఇస్యూ మీద, సోమవారం నాడు సభలో ఒక ప్రకటన చేస్తాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి : మరి అప్రెంటిస్‌షిప్ గురించి చెప్పండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ప్రభుత్వ నిర్ణయం తెలియజేస్తామని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం ఒకవేళ వ్యతిరేకంగా వుంటే ఎట్లా ?

శ్రీ కె. పార్ధసారధి : మేము తప్పకుండా మీకు సానుకూలంగానే పరిశీలిస్తాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి : వైఎస్ రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వుండగా అప్రెంటిస్‌షిప్ విధానం రద్దు చేయాలని ఒక అగ్రిమెంట్ ప్రభుత్వంతో చేసుకున్నాము. మీరు దాని గురించి మాట్లాడరేమి ?

శ్రీ కె. పార్ధసారధి : ఇందాక చెప్పిన రెండు అంశాలకు సంబంధించి మేము సానుకూలంగా, పాజిటివ్‌గా పరిశీలిస్తామని చెప్పాను. మీరు చెప్పిన ఒపీనియన్స్ అన్నీ ముఖ్యమంత్రి గారికి తెలియజేసి నిర్ణయం తీసుకుంటాము. వారు అప్రెంటిస్ విధానం మీద నోటీసు ఇచ్చినట్లుగా నాకు తెలియదు. దాని మీద చర్చించి ....

( శ్రీ బి. మోహన్‌రెడ్డి వెల్‌లో కూర్చున్నారు )

శ్రీ బి. మోహన్ రెడ్డి ః ప్రభుత్వంతో అగ్రిమెంట్ అయింది, ఇంతవరకూ జిఓలు ఇవ్వలేదు.

( అంతరాయం )

శ్రీ కె. పార్థసారథి ః అగ్రిమెంట్ అయిపోతే ఇక దాని గురించి మాట్లాడేదేముంది? జిఓ తప్పకుండా ఇస్తాము.

( అంతరాయం )

శ్రీ దాచూరి రామిరెడ్డి ః మంత్రి గారి మీద గౌరవంతో మేము కూర్చుంటున్నాము, వారు కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి సోమవారం నాడు పాజిటివ్‌గా ప్రకటన చేయాలని కోరుతున్నాము.

( తిరిగి అంతరాయం )

శ్రీ బి. మోహన్ రెడ్డి ః ముఖ్యమంత్రి గారితో చేసుకున్న అగ్రిమెంటు అగ్రిమెంట్ లాగానే వుంది, జిఓలు ఇవ్వడం లేదు. చేసుకున్న అగ్రిమెంటు ప్రకారం అప్రెంటిస్‌షిప్ విధానాన్ని రద్దు చేసి, ముఖ్యమంత్రి గారు ఉత్తర్వులు ఇస్తారా? లేదా అనేది చెప్పండి.

శ్రీ కె. పార్థసారథి ః మీరు చెప్పిన అంశాలను తప్పకుండా సానుకూలంగా పరిశీలిస్తాము. జిఓ ఇస్తాము.

(శ్రీ బి. మోహన్ రెడ్డి వెల్ నుంచి తమ స్థానానికి వెళ్లారు )

మిస్టర్ చైర్మన్ ః నౌ షార్ట్ డిస్కషన్ ః

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సర్, మా వాయిదా తీర్మానాలు వున్నాయి.

MR. CHAIRMAN: The Government is ready for discussion. It is ready for statement, ready for anything.

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని ) ః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం తరపున మేము డిస్కషన్‌కు రెడీగా వున్నాము. వారు లేవనెత్తిన అంశాలు అన్నిటి మీదా చర్చించేందుకు, వారి సందేహాలన్నిటినీ నివృతి చేసేందుకు మేము సిద్ధంగా వున్నాము. దయచేసి కోపరేట్ చేయమని వారిని తమరి ద్వారా కోరుతున్నాను.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

శ్రీ కె.రోశయ్య( హైదరాబాద్ ) ః అధ్యక్షా, గత వారం రోజులుగా ఈ సమస్యపైన ఒక పరిష్కారం లేకుండా చర్చ కొనసాగుతోంది. చట్ట సభల ఉద్దేశ్యం ఏదయితే వుందో అది నెరవేరకుండా పోతోంది. ప్రతి రోజూ సభ మీట్ కావడం, కొద్ది నిమిషాలలో ఏదో ఒక విషయం మీద పట్టుదలకు పోయి మాట్లాడుకోవడం, సభ ఎడ్జర్న్ అవడం జరుగుతోంది.

నేను మీలో ఒకడిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మాజీ ముఖ్యమంత్రిననో, లేక ఆరడుగుల పొడుగు వున్నాననో కాదు. బయట ప్రజలకు మనం ఏ రకమైన సందేశం పంపుతున్నామో ఆలోచించమని కోరుతున్నాను. నేను మనవి చేసేది, ఎక్కడో ఒక చోట సమస్యకు పరిష్కారం కావాలి. నేను అర్థం చేసుకున్నంత వరకూ, ఎక్కడైనా పొరపాటు వుంటే కరెక్ట్ చేయండి, గవర్నమెంటు వైపు నుంచి వినపడుతున్నదేమిటంటే, చర్చ చేయండి, చర్చలో మీకు సంతృప్తి కలుగకపోతే, ప్రభుత్వం ఇచ్చిన సమాధానం మీకు అనంగీకారంగా వుంటే దానిపైన విచారణ చేయడానికి ఒక హౌజ్ కమిటీయో లేక మీరు కోరినట్లుగా జెపిసి యో, ఏదో ఒకటి ప్రొసీజర్‌ను ఫాలో అవుతూ అడగవచ్చు.

ఇటు వైపు నుంచి వినపడుతున్నది ఏమిటంటే చర్చ లేకుండానే హౌజ్ కమిటీని కానీ లేక జెపిసిని కాని అపాయింట్ చేయండని అంటున్నారు. నాకు తెలిసినంతవరకూ విషయ ప్రాధాన్యతను వ్యక్తీకరించిన తరువాత సమస్య తీవ్రతను చూసిన తరువాత, ఒక హౌజ్ కమిటీయా లేక మీరు కోరినట్లుగా జెపిసియా ఏది వేయాలనేది ఆలోచించవచ్చు. మన బడ్జెట్ సెషన్లు రెండు మూడు రోజులలో పూర్తవుతాయి. ఆ వున్న రెండు మూడు రోజులనూ సద్వినియోగం చేసుకోకుండా వుంటే మనం నష్టపోతాము.

మనకు ఎన్నో ప్రధానమైన ప్రజా సమస్యలు వున్నాయి, చర్చించవలసినవి, ప్రభుత్వం దృష్టిని ఆకర్షించవలసినవి, తృప్తికరమైన సమాధానం రాబట్టవలసినవి, చాలా విషయాలు వున్నాయి. అవన్నీ ఇట్లాంటి పరిస్థితులలో మరుగున పడిపోతున్నాయి. మన శాసన పరిషత్ అంటే చాలా గౌరవం, మర్యాద, ప్రత్యేకమైన ప్రతిపత్తి వుంది. ఆ గౌరవాన్ని నిలబెట్టవలసిన బాధ్యత మన అందరిపైనా వుంది. సభ సజావుగా జరగాలంటే అది ప్రభుత్వ బాధ్యతే అని ప్రతిపక్షం అనుకోవడానికి వీలు లేదు. లేక ప్రతిపక్షం యొక్క బాధ్యతే అని ప్రభుత్వం అనుకోడానికి వీలు లేదు. ఒక బండికి రెండు చక్రాలు లాంటివి ప్రభుత్వ, ప్రతిపక్షాలు. అవి రెండూ సక్రమంగా వుండాలి.

చట్ట సభ సక్రమంగా జరగాలంటే ఏదో ఒక చోట బ్రేకింగ్ పాయింట్ వుండాలి. నా మనవి ఏమిటంటే, ఇప్పటికి వారం రోజులయిపోయింది. ఒక స్పెసిఫిక్ అంశం మీద మనం ఎడ్జర్నమెంట్ మోషన్ ఇస్తాము. రూల్స్ గురించి మీకిందరికీ నా కంటే బాగా తెలుసు. మనం ముందుగా ప్రభుత్వం వైపు నుంచి స్పందన విందాము. ఇది కంటిన్యుయస్‌గా వారం రోజుల నుంచి జరిగిపోతోంది. మీరు ఇష్యూస్ మీద మాట్లాడండి. కొన్ని తప్పిదాలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మ.12.10

తప్పిదాలా, ఒప్పిదాలా ఏమిటనేది చర్చ మొదలుపెడితే, కొన్ని అంశాల మీద ప్రస్తావన చేస్తే, సంబంధిత మంత్రి గాని లేదా ప్రభుత్వం తరపున మరొక ప్రతినిధి గాని సమాధానమిచ్చిన తరువాత, అప్పుడు ఛైర్మన్ గారి దృష్టిలో కూడా ఈ సమాధానం సంతృప్తికరంగా లేదు, సమగ్రంగా లేదు, దీన్నింకా పరిశీలన చేయాల్సిన అవసరముందని వారు భావించినా, సభ భావించినా ఏదో ఒక రకమైన కమిటీని కాన్స్టిట్యూట్ చేసి ఫర్దర్‌గా ప్రొసీడ్ అయ్యేదానికి వీలుంటుంది. చర్చే లేకుండా ప్రతిష్టంభనతో మనం రోజూ వెళ్లిపోతుంటే, బహుశా మన గౌరవాన్ని మనమే తగ్గించుకున్నట్లు అవుతుందని నేను అనుకుంటున్నాను. జనరల్‌గా పబ్లిక్ నుండి

వినపడుతున్నదేమంటే చట్ట సభలంటే ప్రత్యేకంగా మన ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి.. ఎక్కడో ఏ రాష్ట్రంలోనో ఏదో జరిగింది, కుర్చీలు విసురుకున్నారు, కొట్టుకున్నారు, నెత్తురు మరకలు అయ్యాయి, చొక్కాలు చిరిగాయనేవి మనకు ఆదర్శం కాదు గదా! గతంలో మనం సభను ఎట్లా జరుపుకునేవాళ్లం, ఎంత హుందాగా జరుగుతుండేవి ఆలోచించండి. ఇప్పుడు కూడా మీరు లేవనెత్తిన అంశాన్ని సర్దుకోండని గాని, విత్‌డ్రా చేసుకోమని గాని నా సలహా కాదు. ఎస్.. మీరు చెప్పినటువంటిది, మీరు ప్రస్తావిస్తున్నటువంటి అంశం గట్టిగా ప్రస్తావన చేయండి. గవర్నమెంట్ వైపు నుండి కూడా సమాధానం విందాం. దయచేసి, ఇటు, అటు అని కాకుండా కాదు. చట్ట సభలో వున్న ప్రతి ఒక్కరికీ మీ కొలీగ్‌గా, మీలో ఒకడిగా చేస్తున్న విజ్ఞాపనేమంటే సభ హుందాతనాన్ని పెంచుకుందాం, చట్ట సభ గౌరవాన్ని పెంచుకుందాం, మనందరి గౌరవాన్ని కూడా పెంచుకుందాం. దయచేసి, సహకరించి ఛైర్మన్ గారు చెప్పినటువంటి రీతిలో మనం సభను నడిపించుకునే దానికి ప్రయత్నం చేద్దామని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు ఇచ్చిన సలహా విన్నాం. అయితే..

మిస్టర్ ఛైర్మన్ః సభ ఉన్నత గౌరవాన్ని కాపాడమన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావుః సభలోని సభ్యులందరూ కూడా సభా గౌరవాన్ని కాపాడటానికే వున్నామండీ. అయితే ప్రస్తుత పరిస్థితులు చూసినట్లైతే, మనం కూడా పెద్ద మనుషులని చెప్పి సమస్యకు దూరంగా పారిపోతే మాత్రం మనం న్యాయం చేసినట్లుగా వుండదు. ఎందుచేతనంటే ప్రజల ఆస్థులను గాని, ప్రభుత్వ ఆస్థులను గాని కాపాడాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వానికి వుంది. ప్రభుత్వం విఫలమయ్యిందని ఎప్పుడైతే లెజిస్లేచర్ భావిస్తుందో, లెజిస్లేచర్ ఆ బాధ్యతలు తీసుకోవాలి. లెజిస్లేచర్ కూడా బాధ్యతలనుండి ఎస్కేప్ అయ్యే పరిస్థితులు వస్తే, ఈ రాష్ట్ర సంపదను ఎవరు కాపాడతారు కాబట్టి, ప్రస్తుతమున్నటువంటి పరిస్థితి ఏమంటే రెండు, రెండున్నర సంవత్సరాలుగా మేము పోరాడుతున్నాము. రాష్ట్రంలోని భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవి. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన భూముల తాలూకు కేటాయింపులు జరిగాయి. కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయా, సక్రమాలు జరిగాయా అన్నది ప్రక్కన పెడదామండీ. కనీసం కేటాయింపులు చేయబడిన భూములన్నీ సద్వినియోగం చేయబడుతున్నాయా, లేదా? ఏ నిమిత్తం ఆ భూములు కేటాయించామో, ఆ పర్పస్ నిమిత్తం అవి వాడబడుతున్నాయా, లేదా? లేదూ, వాటిని రియల్ ఎస్టేట్ వ్యాపారం క్రింద మార్చుకుని వాళ్లు మనీ ఎర్న్ చేసుకుంటున్నారా, లేదా అనేవి చూడాల్సిన బాధ్యత మన మీద వుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడం కోసం ల్యాండ్స్ ఇవ్వడం జరిగింది. కానీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయకుండా వాళ్లు మనీ ఎక్వైర్ చేసుకుంటున్నారు. డబ్బులు సంపాదించుకోవడమే ధ్యేయంగా పెట్టుకుంటున్నారు...

మిస్టర్ ఛైర్మన్ః చర్చ సాగిద్దాం. ప్రభుత్వం తరఫున కూడా చర్చకు అంగీకరించారు. మీరు చర్చ మొదలుపెట్టారు. They are ready for discussions. It is a good start for discussion.

డా. కె. రోశయ్యః వీరభద్ర రావు గారూ.. నేను తమరికి మనవి చేసేది ఒక్కటే. ఏ పర్పస్‌కైతే ల్యాండ్స్ ఇవ్వబడ్డాయో ఆ పర్పస్‌కు కాకుండా రియల్ ఎస్టేట్‌కనో, లేకపోతే ఇంకొక పర్పస్‌కో వాడుకుంటున్నారనేటటువంటి మాట వుంది. అది జనరల్‌గా కాకుండా మీరు డిస్కషన్‌లో స్పెసిఫిక్‌గా ఇదిగో

'ఎక్స్' కి ఇంత ఎక్స్టెంట్ ఇచ్చాము, అతను ఇలా దుర్వినియోగం చేసాడు, లేకపోతే వయొలేషన్స్ వున్నాయి, అన్యాక్రాంతం చేశాడని ఇట్లా కొన్ని వస్తే, వాటికి సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మంత్రి గారు పదేపదే చెబుతున్నారు. నేను ఏమంటున్నానంటే, మీరు మీ దగ్గరున్న సమాచారం ఆధారంగా మీరు మాట్లాడే మాటల్ని అడ్డుకునేందుకు ఎవరూ ప్రయత్నం చేయడం లేదు. మీరు మాట్లాడండి. అలాగే గవర్నమెంట్ వైపు నుండి కూడా సమాధానం వినండి. ఆ సమాధానం వినేటప్పుడు ఇంకా మీకు తృప్తి కలగలేదు, మాకింకా అదనపు సమాచారం కావాలనంటే ఛైర్మన్ గారు వుండనే వున్నారు.

ఉదాహరణకు ఏ కేసైనా సుప్రీంకోర్టుకు వెళితే జడ్జిమెంట్ అటో, ఇటో అవుతుంది. రెండుప్రక్కలా జడ్జిమెంట్ చెప్పరు కదా? అలాగే ఛైర్మన్ గారు ఇక్కడ వున్నారు. హౌస్లో ప్రభుత్వం, ప్రతిపక్షాలు, లేకపోతే ఇతరత్రా ఆలోచనలు కలిగినవాళ్లు కూడా వుంటారు. ఇది వాద ప్రతివాదాలకు సవ్యంగా వుండాలి, వాద ప్రతివాదాలు కావాలి, లేకపోతే వూరికే చప్పట్లు కొట్టి వెళ్లిపోతే ఆ ఆబ్జెక్ట్ కూడా నెరవేరినట్లు కాదు. కానీ చర్చ లేకుండానే two and half years నుండి వస్తున్న ఆరోపణలన్నారు. మీకు తెలియందేమీ కాదు. మనం ఎడ్జర్న్మెంట్ మోషన్ ఇచ్చేటప్పుడు రూల్స్ ప్రకారంగా ఏం చెబుతున్నాం – On a specific issue వుంటేనే మాట్లాడుతున్నాం. ఇక్కడ అనేకమైన ఇష్యూస్ వున్నాయి. కనుక టెక్నికాలిటీలోకి వెళ్లి ఎడ్జర్న్మెంట్ మోషన్ అడ్మిసబుల్ అవునా, కాదా అనేది కూడా కాకుండా, చర్చకి గవర్నమెంట్ అంగీకరిస్తుంది, గౌరవ ఛైర్మన్ గారు కూడా అంగీకరిస్తున్నారు. కనుక చర్చలో మీరు చేయవలసినటువంటి, ప్రభుత్వానికి చెప్పవలసినటువంటి సలహాలు గాని, ఆరోపణలు గాని మీ దగ్గరున్న సమాచారంతో మీరు మాట్లాడండి. మాట్లాడిన తరువాత ప్రభుత్వ సమాధానం వినండి. లేకపోతే ఏమౌతుందంటే, ఈ two days కూడా ఇలాగే ప్రతిష్టంభనతో కొనసాగుతుంది. దానివల్ల మీరు ఏం ఆబ్జెక్టివ్ సాధించినట్లు? మీరు కూడా ఆలోచన చేయండి. అట్లా కాదు. ఏదైనా పబ్లిక్ ఇంట్రస్ట్ వున్న విషయం, పబ్లిక్లో కూడా చాలా అవేర్నెస్ వచ్చింది. వాళ్లందరూ చూస్తున్నారు. ఏమిటిది! ఇట్లా మాట్లాడుకుని వెళ్లిపోవడమేనా? అసలు మాట్లాడతారా, లేదా? నా దగ్గర సమాచారముంది, చూడూ.. నేను నోరు విప్పితే అని బెదిరించుకోవడమేనా అనేది కూడా వస్తుంది. దయచేసి, Let's proceed with the discussion. సార్, తమరు వారితో కూడా మాట్లాడి టైమివ్వండి, వారి దగ్గర నుండి గాని, మిగిలిన వాళ్లు గాని ఎవరు మాట్లాడాలనుకున్నారో, ఎవరి దగ్గరైతే సమాచారముందో వాళ్లు మాట్లాడతారు. మాట్లాడినప్పుడు మనం ఈ two days, three days 29th వరకు మనకు ఇప్పుడందిన ప్రోగ్రాం ప్రకారంగా హౌస్ మీట్ అవుతుంది. Let's not waste our precious time.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఇన్ని రోజులుగా రెండు చట్ట సభల్లో ఒకే విషయం గురించి మాట్లాడుతున్నారంటే, సభను స్తంభింపచేయడం జరిగిందనంటే ప్రభుత్వం కూడా దీన్ని సీరియస్గా తీసుకోవాల్సిన అవసరముంది. అసలు ప్రభుత్వం ఇప్పటికే – ఏమిటి మీరు ఆరోపణలు చేస్తున్నారు, ఆ అవసరం లేదు. మేము ఇన్నిన్ని అలాంట్మెంట్లు చేశాం, సెజ్లకు ఇన్ని భూములిచ్చాం, ఐటీ సెజ్లకిన్ని భూములిచ్చాం, ఇండస్ట్రీస్కి ఇన్ని ఇచ్చాం, పోర్ట్సుకి ఇన్ని ఇచ్చాం, లేదూ ఇతరత్రా ప్రయోజనాలకింత ఇచ్చాం, లిస్టు ఈవిధంగా వుంది, దీని తాలూకు ప్రోగ్రెస్ ఇది, దీన్ని వీళ్లు వయొలేట్ చేశారు, దీని మీద మేము చర్యలు తీసుకున్నాం, ఇక్కడ వయొలేట్ చేయలేదు దీని ప్రోగ్రెస్ బాగానే వుంది అనేటటువంటి స్టేట్మెంట్తో ఒక వైట్ పేపర్ పబ్లిష్ చేస్తారని మేము అశించాం. ఇది బాధ్యత కాదా సార్? అసలు ప్రభుత్వ ఆస్తులను మనం ఇచ్చేసిన తరువాత, ఆ ప్రభుత్వ ఆస్తులు దుర్వినియోగమయ్యాయా, సద్వినియోగమయ్యాయా అని చట్టసభల్లో చెప్పాల్సిన అవసరం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదా సార్? కాగ్ రిపోర్ట్స్ కూడా తెలియపరిచాయి. కాగ్ రిపోర్ట్సులో కూడా దుర్వినియోగం జరిగిందని వాళ్లు కూడా తెలియపరిచారు. యాక్షన్ టేకెన్ రిపోర్టు ఎక్కడ సబ్మిట్

చేశారు? హౌస్‌లో ఏమున్నా సబ్మిట్ చేశారండీ? ఈ ప్రభుత్వం డిఫంక్ట్ అయిపోయింది సార్. ప్రభుత్వం పనిచేస్తే మాకు అభ్యంతరం లేదు. బ్యూరోక్రాట్స్ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఈ బ్యూరోక్రాట్స్ అంతా ఈ రోజు ప్రభుత్వాన్ని శాసించే పరిస్థితులు ఇవాళ రావడం జరిగింది.

మొన్ననే చూశారు సార్. సభలో వేసిన ఒక ప్రశ్న గురించి ఏం న్యాయం జరిగింది సార్? ఒక మంత్రి గారు అంగీకరించారు, పొరపాటయ్యిందని సమాధానం చెప్పడం కూడా జరిగింది. ఇంకొక మంత్రి గారు దాన్ని యాక్సెప్ట్ చేయడం లేదు. సమాధానం చెప్పిన వాళ్ల మీద నేను చర్యలు తీసుకుంటానని పరిశ్రమల మంత్రి గారు చెబుతున్నారు. వారిని నమ్మి మేమెందుకు చర్చ సాగిస్తాం సార్? గవర్నమెంట్ మీద నమ్మకముంటే మేము తప్పనిసరిగా చర్చిస్తాం. కానీ, ఇవాళ మాకు గవర్నమెంట్ మీద విశ్వాసం లేదు. కాబట్టి, శాసన సభ్యులంతా కూడా ఒక కమిటీ క్రింద ఫార్మ్ అయ్యి వెళ్లమనండి, చూస్తారు. చూసి ఎక్కడెక్కడైతే అక్రమంగా జరుగుతోంది, ఎక్కడెక్కడ సక్రమంగా జరుగుతోందనేది మొత్తం పరిశీలన చేయడం. జరిగిన తరువాత వాళ్ల తాలూకు రిపోర్ట్ సబ్మిట్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ఎందుకు భయపడుతుంది? భయపడాల్సిన అవసరమేముంది సార్? ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు భయపడాలి? పార్లమెంటులో కూడా 2 జి స్పెక్ట్రమ్ గురించి సభను స్తంభింప చేయడం జరిగింది. చివరిగా కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం జరిగింది. అందుచేత, ఇవాళ కూడా పట్టుదలకు పోకుండా, ట్రాన్స్‌పరెంట్‌గా వుండాలనే భావన మీలో వున్నట్లయితే, తప్పనిసరిగా కమిటీని వేయాలి. అభ్యంతరమేమిటి? ధైర్యంగా మీరు శాసన సభా కమిటీని వేసి చూడండి. మీరు చూడండి, పొరపాట్లేమైనా వుంటే స్టడీ చేయండని చెప్పడానికి ఎందుకు భయపడుతున్నారు? అంటే ఎవరికి మీరు భయపడుతున్నారు! అంటే వంద మందికి మీరు భూములిచ్చేసి, ఆ భూములన్నింటినీ కూడా..(ఈ దశలో మైకు కట్ చేయబడింది) సార్.. సార్.. చెప్పనివ్వండి. ఓ వంద మందికి భూములిచ్చేసి, నియో జమీందారీ వ్యవస్థను సృష్టించేశారు. ఇప్పుడు ఆ నియో జమీందారులను చూసి రాష్ట్ర ప్రభుత్వం భయపడే పరిస్థితులు రావడం జరిగింది. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. ప్రభుత్వమే కొందరు వ్యక్తులను చూసి భయపడేటటువంటి స్థాయికి ఇవాళ రావడమనేది దైన్యం సార్....

12.20pm

మిస్టర్ ఛైర్మన్ : సభ ముందు ఒక సూచన చేయడం జరిగింది. మీరిచ్చిన ల్యాండ్స్ ఒకటో, రెండో స్పెసిఫిక్‌గా గుర్తిస్తే దానిపైన చర్చకు మరియు వాటి విషయంలో స్టేట్‌మెంట్ ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ విధంగానే మనం ముందుకు వెళితే మార్గం లభిస్తుందేమో. కమిటీ వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ముందు చర్చించిన తరువాత చూద్దామని వారు అంటున్నారు. ఈ విషయంలో అందరూ ఆలోచించాలి. ప్రతి విషయంలో పట్టు విడుపులనేవి ఉండాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (శ్రీకాకుళం): అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు వారి అనుభవంతో సభలో చాలా మంచి విషయాలు డిబేట్‌లోని అంశాల్లోకి వెళ్లకుండా చెప్పారు. నేను కూడా ఇప్పుడు డిబేట్‌లోకి వెళ్లను. ప్రొసీజర్ గురించే ఇంత వరకు ఆర్గ్యుమెంట్స్ జరుగుతున్నాయి. ప్రొసీజర్‌లో ఎక్కడైనా, ఒక అంశాన్ని మీరు లేవనెత్తినప్పుడు, లేవనెత్తుతూనే దానిపై ఒక 'జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ' (జె.ఎల్.సి.) ని వేయమని అడుగుతున్నారు. ఈ 65 సంవత్సరాల చట్ట సభ కాలంలో ఏ సందర్భంలో అయినా ఇలా వేయడం జరిగిందా అని మిమ్మల్ని అడుగుతున్నాను. మీకంటే కూడా ప్రభుత్వమే ముందుకు వచ్చిందని చెపుతున్నాను. ప్రభుత్వం డిస్కషన్‌కి అంగీకరించిందంటే దాని అర్థమేంటి? పెద్దలు రోశయ్య గారు చెప్పినట్లు డిస్కషన్‌లో కొన్ని అంశాలు

ఇక్కడ మీరు రాబట్టిన తరువాత, అదనంగా మరి కొన్ని అంశాలను లోతుగా అధ్యయనం చేయాలన్నప్పుడు, సంబంధిత అంశాలను ఛైర్మన్ గారి దృష్టికి తెచ్చినప్పుడు, ఛైర్మన్ గారు ఆదేశిస్తే, ప్రభుత్వం కూడా దానికి కట్టుబడి ఉంటుంది. ఆలోచించండి. అసలు అటువంటిదేదీ లేకుండానే మీరెందుకు పట్టుదలలకు పోతున్నారు? ప్రభుత్వం డిస్కషన్‌కి సిద్ధంగా ఉన్నప్పుడు, మీరు జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ అవసరం ఇందువల్ల ఉందన్న విషయాన్ని మీరు తొలుత ప్రొజెక్ట్ చేయాలి కదా. అదేమీ లేకుండా మీరు వన్ సైడెడ్‌గా మాట్లాడుతున్నారు. ఒక మంత్రి అబద్ధం చెప్పారని బ్రాహ్మణీ స్టీల్ విషయాన్ని మళ్లీ ప్రస్తావిస్తున్నారు. లేదు. బ్రాహ్మణీ స్టీల్‌కి ప్రభుత్వం ఎట్లాంటి అనుమతి ఇచ్చిందో సభలో దాచిపెట్టే అంశం కాదని నేను ఆనాడే క్లారిఫై చేశాను. ఇప్పుడు కూడా అది తప్పు కాదు. 2002వ సంవత్సరంలో ఇచ్చిన ఒక జి.ఓ. ప్రాతిపదికన, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆ సంస్థకు అప్పు ఇచ్చాయి. అప్పు ఇచ్చిన విషయం ప్రభుత్వానికి అసలు తెలియలేదు. ఆ సమాచారం తెలిసిన తరువాత, మళ్లీ సభకు చెప్పడమనేది మంత్రి గారి యొక్క, మరియు ప్రభుత్వం యొక్క హుందాతనం. దాన్ని మెచ్చుకోవాలే కానీ, దాన్ని తప్పు పట్టే విధంగా బయట చిత్రీకరిస్తున్నారు. అది కరెక్ట్ కాదు. ప్రభుత్వం కరెక్ట్‌గా చేసింది. ప్రభుత్వం అనుమతిచ్చి దాన్ని, దాచిపెట్టే ప్రయత్నం చేస్తే మీరు మోటీవ్స్ అట్రిబ్యూట్ చేస్తే అర్థం ఉండేది. అది కాదు ఇక్కడ. ప్రైవేటు సంస్థ ఒకప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల వల్ల, ఇన్‌స్టిట్యూషన్‌లో అప్పు తీసుకొనే అవకాశం వారికి కలిగింది. ఆ అంశాన్ని ప్రభుత్వం కమ్యూనికేట్ చేయలేదు. చేయకపోతే చేయని విషయాన్ని మీరంతా అడుగుతుంటే మేం అనుమతి ఇవ్వలేదు, అటువంటిది తీసుకోలేదని చెప్పాం. ఆ సంస్థ తీసుకొన్నదని తరువాత తెలిసింది. అనుమతిచ్చి, తీసుకొంటే, అది దాచిపెడితే తప్పు అవుతుంది. తరువాత మంత్రి గారు వచ్చి స్వయాన ఆయన చెప్పాడంటే, ఆ ప్రభుత్వం ఫ్యాక్ట్స్‌ని సభ ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్న తీరుని మీరు హర్షించాలే తప్ప, తప్పు పట్టడానికి వీల్లేదు.

జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ విషయంలో మీరు విజ్ఞప్తి చేసినప్పుడు, డిమాండ్ చేసినప్పుడు అనేక విషయాలు ఎస్టాబ్లిష్ చేయాలి. మాకు కూడా చాలా భిన్నాభిప్రాయలు ఉన్నాయి. చాలా అంశాలపై చాలా పార్టీలకు భిన్నాభిప్రాయాలు ఉంటాయి. అన్నింటినీ శోధిద్దాం. అన్నిటికి సంబంధించిన సమాచారం వస్తే fact free అయితే మంచిదే కానప్పుడు, other remedies ఏమిటన్నది మీరు ఆలోచనలు చేయండి, ప్రభుత్వం కూడా దాన్ని ఆచరిస్తుంది. ఎందుకు మీరు పట్టుదలకు పోతున్నారు? ఊరకనే బయట ఒక రకమైన ప్రయత్నాన్ని సృష్టించాలని ఏదో జరిగిపోయిందన్న భావాన్ని క్రియేట్ చేసే విధంగా దీన్ని ముగిద్దామనే ప్రయత్నం మీరు చేస్తున్నట్లు కనిపిస్తోంది. చర్చలేకుండా జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ ఎట్లా అడుగుతారు? టరమ్స్ ఆఫ్ రెఫరెన్స్ ఏమిటి? ఏ ఏ అంశాల్లోకి వెళదాం? ఏ ఏ అలాట్‌మెంట్స్‌పై వెళదాం? ఏ ఏ తేదీల నుంచి వెళదాం? భూములను పది, పన్నెండు శాఖలు అలాట్ చేశాయి. 'ఐ.టి'., 'సెజ్'లు మనీ జనరేట్ చేయడానికి ఉన్నాయి, భారీ పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు, హౌసింగ్‌ని, టూరిజం, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ రకరకాలైన పద్ధతుల్లో ఉన్నాయి. వేటి విషయమై వెళదాం? మనం చర్చిస్తేనే కదా దాని విషయంలో ఒక కన్‌క్లూజన్‌కి వస్తాము. క్లారిటీ వస్తుంది. ఉభయ సభలో ఈ ప్రయత్నం చేయడం, పెద్దలు రోశయ్య గారు చెప్పినట్లు కేవలం మనం తూ తూ మంత్రంగా చేసినట్లుగా కనిపిస్తోందే తప్ప, ఇది కరెక్ట్ కాదు.

(అంతరాయం)

MR.CHAIRMAN: The point before the House is whether to take up the discussion or not. దానిపైన డిస్కషన్ అయితే అందరూ మాట్లాడానికి అవకాశం ఇస్తాను. If the discussion takes place efficiently then I will give chance to each and every one.

(అంతరాయం)

No discussion I am not allowing anybody. ఆయన మంత్రి గారు కాబట్టి అలౌ చేశాను. I am not allowing any body. డిస్కషన్‌కి ఒప్పుకొంటే, I will go according to the list.

(అంతరాయం)

(కొంత మంది తెలుగుదేశం సభ్యులు జె.ఎల్.సి. వేయాలంటూ పదే పదే నినాదాలు చేశారు)

(అంతరాయం)

Only discussion. No slogans Please. వెంకటరావు గారూ, మీరు సీనియర్ సభ్యులు. అయినా నేను మైక్ ఇవ్వడం లేదు. I have laid down one Principle. డిస్కషన్ అన్నప్పుడు I will give opportunity to each and every one.

(అంతరాయం)

ఎందుకండీ ఊరకే అనవసరంగా అలిగేషన్స్ చేస్తారు!

(At this juncture, the Opposition Party Members raised slogans as "we want J.L.C. We want J.L.C" and at the same time, the Treasury Benches also raised the slogans as "we want discussion. We want discussion.")

(Interruptions)

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, ఈ రోజు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి మేము రెడీగా ఉన్నాం. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాతే అని పెద్దలు రోశయ్యగారు, ధర్మాన ప్రసాదరావు గారు చెప్పడం జరిగింది. డిబేట్, డిస్కషన్ చేద్దాం. ఇది పెద్దల సభ. ఈ సభను ఏ విధంగా నడుపుకోవాలన్న విషయంలో మనందరం సూత్రప్రాయంగా అంగీకరించుకొన్నాం. ఇక్కడ ఉపాధ్యాయ పెద్దలందరూ కూడా ఉన్నారు. సభని ఏ విధంగా నడుపుకోవాలి అన్న అంశంపై వారందరి సూచనలు కూడా తీసుకొంటే బాగుంటుంది. వారు కూడా స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్య యుతంగా డిబేట్ చేద్దామన్నప్పుడు వారి అభిప్రాయలను కూడా వారు చెప్పాల్సిన అవసరం, ధర్మం ఉంది. మేము డిస్కషన్‌కి ఒప్పుకొంటున్నాం. మీరడిగే ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది కనుకనే మేము బాధ్యతతో పది అడుగులు ముందుకు వచ్చినా వారు సహకరించడం లేదు. ఇటువంటి సందర్భంలో సభలో ఉన్న వేరే పెద్దలు కూడా in order to assist the Chair and to run the proceedings of the House, they have to give their valuable suggestions.

మ.12.30.

కానీ, గౌరవ సభ్యులందరూ ఒక్కటే మొండిపట్టుతో ఈరోజు జెపిసీ వేయమని కోరుతున్నారే తప్ప డిబేట్ డిస్కషన్స్‌కు ఒప్పుకోక పోవడం సరికాదు. సభను స్టార్ట్ చేయడానికి డిస్కషన్ ఉపయోగపడుతుందనే అభిప్రాయం ఏర్పడే తరుణంలో మంచి సూచనలు, సలహాలు తీసుకోవడానికి మేము పెద్ద హృదయంతో ఉన్నాము అధ్యక్షా, దానిపై కూడా ఆరోపణలు చేస్తుంటే ఎలా?

(అంతరాయం)

MR. CHAIRMAN: Seetaramulu Garu, you want discussion or not?

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములుః నేను వాయిదా తీర్మానం చేశాను.

MR. CHAIRMAN : I am not allowing any one. డిస్కషన్ చేస్తే అందర్నీ అలౌ చేస్తాను.

(అంతరాయం)

శ్రీ పాలడుగు వెంకటరావుః సార్, మైక్ ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ః వెంకటరావుగారూ, ఇప్పుడు మీకు మైకిస్తే అందరికీ ఇవ్వాలి. వీరభద్రరావుగారూ, నాకు తెలిసినంతవరకు Members are the conscience of the House. Let us go for discussion.

శ్రీ దాడి వీరభద్రరావుః నా మాట విని మైకు ఇవ్వండి సార్.

మిస్టర్ ఛైర్మన్ః అదేకదా నేను చెప్పేది.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, నా నోరు నొక్కడంలో ప్రయోజనం ఏం ఉంది? నా నోరెందుకు నొక్కుతున్నారని అడుగుతున్నాను. ఇది న్యాయం కాదు సార్.

మిస్టర్ ఛైర్మన్ః ఫస్ట్ మీరే మాట్లాడుతున్నారు.

(మొదటగా శ్రీ దాడి వీరభద్రరావుగారు పోడియం వద్దకు రావడంతో, వారితోబాటు కలిసి శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్, శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి, పాతూరి సుధాకర రెడ్డి, కచ్చా జార్జి విక్టర్, ఎం.వి.ఎస్. శర్మ, విటపు బాల సుబ్రహ్మణ్యం , కె. ఎస్. లక్ష్మణరావు, బి. మోహన్ రెడ్డి, గాదె శ్రీనివాసులు నాయుడు తదితర సభ్యులు పోడియం వద్దకు రావడం జరిగింది)

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః ఈ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం.

శ్రీ కె.పార్థసారధిః చేతకానిది ఏంటండీ. మీరే చేతకానివారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః వీరభద్రరావుగారూ......

శ్రీ దాడి వీరభద్రరావుః అవినీతి ప్రభుత్వం, లంచాల ప్రభుత్వం, దోపిడీదారుల ప్రభుత్వం, దొంగల ప్రభుత్వం.

(అంతరాయం)

MR. CHAIRMAN : Please go back to your seats.

(శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్, శ్రీ కె.స్ లక్ష్మణరావులతోపాటు మరికొంతమంది ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు వచ్చి "we want JLC, we want JLC" అని నినాదాలు చేయసాగారు).

MR. CHAIRMAN: The House is adjourned to meet again at 10.00 a.m. on Monday, the 28th March, 2011.

(The House then adjourned at 12.34 P.M. to meet again at 10.00 a.m. on Monday, the 28th March, 2011.)